సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

ఆర్.బి.ఐ/2018-19/205
డిసిబీఆర్/బిపిడి(పిసిబి)/సిఐఆర్.నం.10/16.20.000/2018-19. జూన్ 10, 2019

చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్లు
అన్ని ప్రాథమిక (అర్బన్) సహకార (కో-ఆపరేటివ్) బ్యాంకులు

మేడమ్/డియర్ సర్,

**హెల్డ్ టు మెచూరిటి క్యాటగిరి లో ఉన్న సెక్యూరిటీల విక్రయాలు – అకౌంటింగ్ చేసెడువిధము**

పరిపక్వత (మెచూరిటి) అయ్యేంత వరకు ఉంచాలానే ఉద్దేశ్యంతో బ్యాంకులు గడించిన సెక్యూరిటీలు హెచ్.టి.యం క్యాటగిరి క్రింద వర్గీకరించబడతాయని సూచిస్తున్న జులై 01, 2015 వ తేదీ నాటి ప్రాథమిక (అర్బన్) సహకార (కో-ఆపరేటివ్) బ్యాంకుల పెట్టుబడుల మీది మాస్టర్ సర్క్యులర్ డిసిబీఆర్/బిపిడి(పిసిబి)/యంసి. నం.4/16.20.000/ 2015-16 - లోని పేరా 16.2 ను దయచేసి పరికించండి.

2. ఈ సందర్భంగా, పునరుద్ఘాటించేదేమిటంటే యుసిబి లు హెచ్.టి.యం క్యాటగిరి క్రింద ఉంచిన సెక్యూరిటీలను విక్రయించే ప్రయత్నం చేయబోవని ఆశిస్తున్నాము. ఒకవేళ ద్రవ్యలభ్యత ఒత్తిడి వల్ల యుసిబి లు హెచ్.టి.యం సముచ్చయం నుండి సెక్యూరిటీలను విక్రయించవలసివస్తే, అటువంటి విక్రయ హేతుబద్ధతను స్పష్టంగా నమోదుచేసి బోర్డు డైరెక్టర్ల అనుమతి తో వారు చేయవచ్చు. హెచ్.టి.యం క్యాటగిరి లో పెట్టుబడుల విక్రయంపై వచ్చిన లాభాన్ని ముందుగా లాభ నష్టాల ఖాతా కు లెక్కించాలి; అటుపిమ్మట, చట్టబద్ధ కేటాయింపుల తదుపరి అటువంటి లాభ మొత్తాన్ని ఆ యేటి నికర లాభం నుంచి క్యాపిటల్ రిజర్వు కు వినియోగించాలి. విక్రయం పై నష్టంను విక్రయం జరిపిన యేటి లాభ నష్టాల ఖాతా లోకి గుర్తించాలి.

మీ విధేయులు

నీరజ్ నిగమ్
చీఫ్ జనరల్ మేనేజర్